పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

## 109. అల్ కాఫిరూన్ సూరా పరిచయం

మక్కాలో అవతరించింది. ఇందులో 6 ఆయత్‌లు, ఒక రుకూ ఉన్నాయి. ఈ సూరాలో దైవప్రవక్త (స) తరఫున తిరస్కారులు, ముష్రికులతో సంబంధం వదులుకోవటాన్ని ప్రకటించడం జరిగింది. తిరస్కారులారా! నాకూ మీకు ఇక ఎటువంటి సంబంధమూ లేదు. మీరు బహుదైవారాధకులు. నేను ఏకేశ్వరోపాసకుణ్ణి. మీరు విగ్రహారాధన చేస్తారు. నేను అల్లాహ్‌ను ఆరాధిస్తాను. ప్రవక్త (స) అనేక ఏళ్ళుగా తౌహీద్ (దేవుని ఏకత్వం), రిసాలత్ (ప్రవక్త దౌత్యం) మరియు ఆఖిరత్ (పరలోకం) గురించిన ప్రాథమిక విశ్వాసాలను వివరిస్తూ వచ్చారు. కాని జాతి ప్రజలు నిరంతరం తిరస్కరిస్తూ వచ్చారు. ఇక మీరు తిరస్కారులతో సంబంధం తెంచుకోండి. ఇప్పటి వరకు ముస్లింలు కావలసి ఉన్నవారు, ముస్లింలయిపోయారు. మీరు హిజ్రత్ చేయండి అని అల్లాహ్ ప్రవక్త (స)ను ఆదేశించాడు. దైవప్రవక్త (స) హిజ్రత్ చేసిన తర్వాత అల్లాహ్ తిరస్కారుల్ని ఆకాశం నుండి విపత్తును అవతరింపజేసి, లేదా ముస్లింల ద్వారా నాశనం చేస్తాడు. బదరు యుద్ధంలో తిరస్కారుల పెద్ద పెద్ద సర్దారులు ముస్లింల చేతుల్లో హతం కావటం తిరస్కారుల వంతయ్యింది.

## 109. సూర అల్ కాఫిరూన్

**ఆయత్‌లు : 6** **అవతరణ : మక్కాలో**

పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(1) ఓ ముహమ్మద్! చెప్పండి : తిరస్కారులారా! (2) మీరు పూజిస్తున్న విగ్రహాలను నేను పూజించను. (3) నేను ఆరాధించే అల్లాహ్‌ను మీరు ఆరాధించరు. (4) ఇంకా మీరు దాస్యం చేస్తున్న వాటికి నేను దాస్యం చేయను అని మరోసారి చెబుతున్నాను. (5) ఇంకా నేను దాస్యం చేస్తున్న వారికి మీరు దాస్యం చేసేలా లేరు. (6) మీ కోసం మీ మతం, నా కోసం నా మతం. (మీ మతం మీది. నా మతం నాది).

آياتها 6 ﴿١٠٩ سُوْرَةُ الْكٰفِرُوْنَ مَكِّيَّةٌ﴾ رُكُوعُهَا 1

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

قُلْ يٰۤاَيُّهَا الْكٰفِرُوْنَ ﴿1﴾

لَاۤ اَعْبُدُ مَا تَعْبُدُوْنَ ﴿2﴾

وَلَاۤ اَنْتُمْ عٰبِدُوْنَ مَاۤ اَعْبُدُ ﴿3﴾

وَلَاۤ اَنَا عَابِدٌ مَّا عَبَدْتُّمْ ﴿4﴾

وَلَاۤ اَنْتُمْ عٰبِدُوْنَ مَاۤ اَعْبُدُ ﴿5﴾

لَكُمْ دِيْنُكُمْ وَلِيَ دِيْنِ ﴿6﴾ ع 1 6 34

1 – 7 వాక్యాలు

దైవప్రవక్త (స) ఎదుట తిరస్కారులు ఒక ప్రతిపాదన తెచ్చారు. “ఒక సంవత్సరం మీరు మా విగ్రహాలను పూజించాలి. మేము కూడ ఒక సంవత్సరం అల్లాహ్‌ను ఆరాధిస్తాము. మీరు మా విగ్రహాలను దైవంగా అంగీకరించండి. మేము కూడా అల్లాహ్‌ను ఆరాధ్యునిగా అంగీకరిస్తాము. మా దగ్గర 360 మంది దేవుళ్ళు ఉన్నారు. మరొక దేవుడు

అంటే 361 మంది దేవుళ్ళయితే మాకొచ్చిన నష్టం ఏమీ లేదు". ఇటువంటి పరిస్థితుల్లో ఈ సూరా అవతరించింది. ఓ ముహమ్మద్! (స) స్పష్టంగా చెప్పివేయండి. ఇస్లాం మరియు తిరస్కారం తౌహీద్ మరియు షిర్క్ రెండూ వేర్వేరు విషయాలు. ఈ రెండు కలసి నడవ లేవు. తౌహీద్ అంటే దేవుడు ఒక్కడే. షిర్క్ అంటే అనేక దేవుళ్ళు. ఇస్లాం ధర్మం తౌహీద్ గల ధర్మం. ఇక్కడ దేవుడు ఒక్కడే. ఆయన్నే ఆరాధించాలి. ఆయన్నే సహాయం వేడుకోవాలి. ఓ ముహమ్మద్ (స) స్పష్టంగా చెప్పివేయండి. తిరస్కారులారా! మీ ధర్మం మీది, దాన్ని మీరే అంటిపెట్టుకొని ఉండండి. మాకు మా ధర్మం ప్రియమైంది. ఈ సూరా శ్రేష్ఠత ప్రామాణిక హదీసుల ద్వారా రుజువు అవుతోంది. దైవప్రవక్త (స) తవాఫ్‌లోని రెండు రకాతులలోనూ, ఫజ్ర్, మగ్రిబ్‌లలోని సున్నత్ నమాజుల్లోనూ ఖుల్‌యా అయ్యుహల్ కాఫిరూన్ మరియు సూరయె ఇఖ్లాస్ పఠించేవారు. ఈ విధంగా ఆయన (స) కొందరు సహబాలకు రాత్రి నిద్రించే సమయంలో ఈ సూరా చదువుకోండి. షిర్క్ నుండి విముక్తి పొందగలుగుతారు అని బోధించారు. (మస్నద్ అహ్మద్, సునన్ తిర్మిజి, అబూదావూద్)